నిమజ్జనానికి వేళాయే..

- 17 చెరువుల్లో గణనాథుల నిమజ్జనానికి సర్వం సన్నద్ధం
- ప్రతి చెరువు వద్ద రెండు క్రేన్లు, గజ ఈతగాళ్లు, వైద్య శిబిరం
- నోడల్ అధికారి పర్యవేక్షణలో 10 మంది సిబ్బంది
- 2000 మంది పోలీసులతో భారీ బందో బస్తు
- 32 వేల విగ్రహాలను ప్రతిష్ఠించిన మండపాల నిర్వాహకులు
- ఇప్పటి వరకు 16 వేలకు పైగా నిమజ్జనం





సాక్షి, సిటీబ్యూరో: నవరాత్రుల పూజలందుకున్న గణనాథుడు మంగళవారం నిమజ్జనానికి తరలే సమయం ఆసన్నమైంది. శోభాయాత్ర మొదలు చెరువుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే వరకు నిర్వాహకులు సమష్టిగా ముందుకు సాగాల్సి ఉంటోంది. నిమజ్జనం వేళ ఆపద కొనితెచ్చుకోకుండా... మండప సంఘాలు జాగ్రత్తలు తీసుకుంటూ వినాయకుడికి ఆదర్శంగా వీడ్కోలు పలకాలని ఆధికార యంత్రాంగం విజ్ఞప్తిచేస్తోంది. ఎలాంటి అపశ్రుతులు జరగకుండా పోలీస్, పురపాలక, రెవెన్యూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికలను సిద్ధం చేశారు. నిమజ్జనానికి 17 చెరువులను గుర్తించి ఏర్పాట్లు పూర్తి చేశారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 32 వేలకు పైగా వినాయక విగ్రహాలను నిర్వాహకులు ఏర్పాటు చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇప్పటి వరకు 16 వేలకు పైగా విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు పేర్కొంటున్నాయి. నిమజ్జన సమయంలో నిర్వాహకులు, భక్తులు జాగ్రత్తలు తీసుకోవాల్సింటోంది.

- 17 చెరువుల వద్ద గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 2 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి చెరువు వద్ద రెండు క్రేన్లు ఏర్పాటు చేయటంతోపాటు ఇద్దరు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. చెరువుల వద్ద విద్యుత్ లైటింగ్, మంచినీటి వసతి తోసహా 10 మంది సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. పోలీసు పికెట్, మెడికల్ క్యాంపు,ఫైర్ ఇంజన్, విద్యుత్ సౌకర్యాలను కల్పించారు.
- భక్తులకు టాయ్‌లెట్లు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులను ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో ఎలాంటి విద్యుత్ అంతరాయానికి ఆస్కారం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.
- వినాయక నిమజ్జనలో ఎలాంటి అపశ్రుతులు చోటుచేసుకోకుండా 17 చెరువుల వద్ద ప్రత్యేక అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లను జిల్లా కలెక్టర్ నియమించారు.

నిమజ్జనంలో పాటించాల్సిన జాగ్రత్తలివే...

- చిన్న వినాయకులను నిర్వాహకులు మోసుకెళ్తే మేలు. బరువు ఎక్కువగా ఉన్న వాటిని భారీ క్రేన్ సాయంతో వాహనంపై ఎక్కించాలి. యువజన సంఘాల సభ్యులు ఉన్నారు కదా అని గణనాథుడిని వాహనానికి మోసుకెళ్లే సమయంలో ఊహించని ఘటన జరిగితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. శోభాయాత్రలో వాహనంపై చిన్న పిల్లలుంటే వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సింటోంది.

నిర్దేశించిన మార్గాల్లోనే...

- ప్రతి గణేశ్ మండపానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వరుస సంఖ్య కేటాయిస్తారు. నిర్వాహకులు భారీ విగ్రహాలతో మధ్యలో చేరితే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. పోలీసులు సూచించిన రూట్ మ్యాప్ అనుసరించి, నిర్దేశించిన మార్గాల్లోనే ముందుకు కదలాల్సి ఉంది. కొందరు మండపాల నిర్వాహకులు, యువత మద్యం తాగి నృత్యాలు చేస్తూ.. యాత్రలో ముందుకు కదులుతుంటారు. ఇది ఏమాత్రం సరికాదు.

డీజే శబ్ధాలకు దూరంగా...

- శోభాయాత్రలో భారీ తరహా డీజే శబ్దాలు పెడుతూ యాత్రలో ఇబ్బందులు కలిగిస్తే ఉత్సవాలు గాడితప్పే వీలుంది. 12 అడుగుల డీజే పరికరం 75 డెసిబుల్స్ మించి శబ్దం వినిపిస్తే పోలీస్ శాఖ కేసులు పెట్టే అవకాశం ఉంటోంది. నిమజ్జనం పూర్తిచేసిన తర్వాత ఆ మండపానికి సంబంధించిన నిర్వాహకులంతా ఒక చోట చేరి, నిమజ్జన యాత్రకు వచ్చిన వారందరూ ఉన్నారా లేదా లెక్క చూసుకోవాలి.
- మద్యం, విందు, చిందులకు తావివ్వకుండా.. అక్కడి నుంచి క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని పెద్దలు, పోలీసు అధికారులు పేర్కొంటున్నారు. విద్యుత్ తీగలను సరిచేయడానికి సంబంధిత అధికారుల సాయం తీసుకోవాలి. ఎక్కువ మంది చెరువుల లోపలికి వెళితే గందరగోళానికి గురయ్యే అవకాశం ఉంది. చిన్నారులు నీళ్లల్లో జారిపడే ప్రమాదం ఉంది. క్రేన్ ఎక్కి చెరువులోనికి వెళ్లే ప్రయత్నం చేయకూడదు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజాపాలన దినోత్సవం

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాయం ఆవరణలో ఉదయం 10 గంటలకు గంటలకు ఎమ్మెల్సీ డాక్టర్. పట్నం మహేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగువేస్తారు. అనంతరం పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. కార్యక్రమంలో కలెక్టర్ గౌతమ్, జిల్లాకు చెందిన ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారు.

గణేష్ నిమజ్జనానికి ప్రత్యేక అధికారులు వీరే...

సాక్షి, సిటీబ్యూరో: వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని 17 చెరువులలో ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం జరిగేలా జిల్లా కలెక్టర్ గౌతమ్ ప్రత్యేక అధికారులను నియమించారు.

చెరువుల వారీగా నియమితులైన ప్రత్యేక అధికారుల వివరాలివీ...

- మేడ్చల్ సుతారి చెరువు, మేడ్చల్ వసంతలక్ష్మి (ఎంపీడీఓ), ఫోన్: 98499 03330
- మేడ్చల్ పెద్ద చెరువు, నాగిరెడ్డి (మున్సిపల్ కమిషనర్), ఫోన్: 70328 98999
- బాచుపల్లి ప్రగతి నగర్ ట్యాంక్, సౌజన్య (ఎంసీ నిజాంపేట్), ఫోన్: 77290 03999
- ఉప్పల్ నల్ల చెరువు, ఆంజనేయులు (డీప్యూటీ కమిషనర్), ఫోన్: 80081 03667
- కుత్బుల్లాపూర్ వెన్నెలగడ్డ చెరువు, నర్సింహ (కమిషనర్), ఫోన్: 99899 30159
- కుత్బుల్లాపూర్ పరికి చెరువు, ఎల్.పి.మల్లయ్యకు (డీప్యూటీ కమిషనర్, గాజులరామారం), ఫోన్: 63095 29286
- కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్, శ్యామ్ ప్రకాష్ (ఆర్‌డీఓ), మల్కాజ్గిరి డివిజన్ ఫోన్: 79950 73753
- బాలానగర్ హస్మత్‌పేట్ బోవెన్ చెరువు, కృష్ణయ్య (డిప్యూటీ కమిషనర్), ఫోన్: 73375 57245
- కూకట్‌పల్లి సున్నం చెరువు, స్వామి (తహసీల్దార్), ఫోన్: 79950 73755
- శామీర్‌పేట సరస్సు, మమతాబాయి (ఎంపీడీఓ), ఫోన్: 9849903332
- సఫిల్‌గూడ ట్యాంక్, రాజు (మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్), ఫోన్: 73311 89762, 91548 99636
- అల్వాల్ కొత్త చెరువు, శ్రీనివాస్ రెడ్డి (డిప్యూటీ కమిషనర్), ఫోన్: 89854 09173
- సూరారం చెరువు (లింగం), రెహమాన్‌ఖాన్ (తహసీల్దార్ కుత్బుల్లాపూర్), ఫోన్: 79950 73757
- ఎదులాబాద్ ట్యాంక్, షబీర్ అలీ (ఘట్‌కేసర్ ఎంపీ), ఫోన్: 91540 83769, 91548 12771
- కాప్రా చెరువు, ముకుంద్ రెడ్డి (డిప్యూటీ కమిషనర్), ఫోన్: 90001 13021
- రాంపల్లి చెరువు, రాజేంద్ర కుమార్ (నాగారం ఎంపీ), ఫోన్: 7075596119
- చెర్లపల్లి చెరువు, సుచరిత (తహసీల్దార్ కాప్రా), ఫోన్: 79950 73748.



పీఏసీ చైర్మన్ గాంధీకి సత్కారం



నిజాంపేట్: పీఏసీ చైర్మన్‌గా నియమితులైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని సోమవారం నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే గాంధీకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. పంగా శ్రీనివాస్‌రావు, ఫణి, ప్రసాద్, మల్లేశ్వరరావ పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు



మహేష్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించిన భరత్‌గౌడ్ తదితరులు

జగద్గిరిగుట్ట: టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సోమవారం జగద్గిరిగుట్టకు చెందిన టీపీసీసీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ జాయింట్ కో ఆర్డినేటర్ గడ్డమీది భరత్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌కు మెమొంటోను అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

శోభాయాత్రలో తాగునీటి వసతి



చింతల్: వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మంగళవారం జరిగే గణేష్ నిమజ్జనం శోభాయాత్రలలో పాల్గొని భక్తులకు నీటి సౌకర్యానికి కల్పించేందుకు జలమండలి సోమవారం అన్ని ఏర్పాట్లు చేసింది. కుత్బుల్లాపూర్‌లో జరిగే శోభాయాత్రలో భాగంగా ఆయా ప్రాంతాలలో శోభయాత్రకు వెళ్లే వాహనదారులకు పాదాచారులకు తాగునీటి వసతిని ప్రతి ఏడాది కల్పిస్తున్న విషయం తెలిసిందే. మంగళవారం జరిగే శోభాయాత్రలో కుత్బుల్లాపూర్‌లోని వెన్నెల గడ్డ చెరువు, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా, ఈఎస్ఐ ఆసుపత్రి జీడిమెట్ల, గాజుల రామవరం చౌరస్తా, సూరారం చెరువు, జగద్గిరిగుట్ట ప్రాంతాల్లో తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం 9 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఈ కేంద్రాలు తీర్చే ఉంటాయని జలమండలి అధికారులు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఆయా కేంద్రాలలో కలిపి మొత్తం 90 వేల ప్యాకెట్ల నీటిని పంపిణీ చేయడం ఉన్నట్లు తెలిపారు.

కరాటే పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు



మాస్టర్ కృష్ణతో పతకాలు సాధించిన భూమ్స్ అకాడమీ విద్యార్థులు

కుత్బుల్లాపూర్: కరాటే పోటీల్లో కుత్బుల్లాపూర్ విద్యార్థులు ప్రతిభ చాటారు. భూమ్స్ అకాడమీ నుంచి మొత్తం 14 మంది విద్యార్థులు 3 కేటగిరీల్లో పోటీపడి ఏకంగా 26 ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణుల్లో పతకాలు సాధించారు. శిక్షకుడు కృష్ణ ఆధ్వర్యంలో కరీంనగర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ పోటీల్లో పది బంగారు, 8 వెండి, మరో ఎనిమిది కాంస్య పతకాలను గెలుచుకున్నారు. గతంలో వివిధ జిల్లాల్లో జరిగిన పోటీల్లో సైతం తమదైన శైలిలో ప్రతిభ చాటుతూ వచ్చారు. మండల, జిల్లా ,రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనవరుస్తూ ఇండియా తరఫున ఆడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కృష్ణ తెలిపారు.

అర్హులందరికీ 'సంక్షేమ ఫలాలు'



సమస్యలను వింటున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలు అన్ని ప్రాంతాలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం షాపూర్‌నగర్‌లోని నివాసానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు బస్తీలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు శ్రీశైలంగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే విశ్వకర్మ కుల సంఘం నాయకులు భగవానుడి జయంతి ఉత్సవానికి రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేసిన వెంకటసుబ్బయ్య, మురళీ కృష్ణ

జగద్గిరిగుట్ట: విద్యార్థులు భావితరాల మేధావులై అన్ని రంగాల్లో రాణించి ఉజ్వల భవిష్యత్‌ను సొంతం చేసుకోవాలని సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎండీ వెంకటసుబ్బయ్య అన్నారు. 2023–24వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులకు సోమవారం జగద్గిరిగుట్ట బస్ స్టాప్ సమీపంలోని సిటిజన్ కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందజేశారు. ఇంటర్‌లో మెరిట్ సాధించిన మత్యాల రోనిత్, పతంగే వర్ష, పాండాల వంశీగౌడ్, గడ్డం భార్గవి, రాచర్ల శ్రావణి, వై.గాయత్రి, మేకల శ్రీవేద, పదవ తరగతిలో మెరిట్ సాధించిన సకోరి పూజిత దేవి, పి.నాగసాయి అజయ్, ఎస్.రసజ్ఞ, పి.వివేకవర్ధన్, ఉప్పల నోవాజాన్, టి.సాకేత్ రెడ్డి, జి.త్రిశాంత్‌రెడ్డి, కర్ర స్పందనలకు జగద్గిరిగుట్ట బ్యాంక్ డీజీఎం ఎం.మురళీకృష్ణతో కలిసి వెంకటసుబ్బయ్య రూ. 10 వేల చొప్పున చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ... కొన్నేళ్లుగా ఇంటర్, పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్ విద్యార్థులకు నగదు పురస్కారాలతో ప్రోత్సహిస్తున్నామన్నారు. సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు రమేష్ కుమార్, రమ్యకృష్ణ, జూనియర్ ఎగ్జిక్యూటివ్‌లు కన్నబాబు, కిరణ్ కుమార్, సాయిశంకర్, బ్రహ్మనాయుడు, సాయికుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కబ్జాకోరల్లో నాలాలు

- సుభాష్‌నగర్‌లో కబ్జాకు గురైన నాలాలు, కాలువలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



10 మీటర్లు కుంచించుకుపోయి 2 మీటర్లు మాత్రమే మిగిలిన నాలా



అక్రమణకుగురైన నాలా

జీడిమెట్ల: సుభాష్‌నగర్ నాలాల అక్రమణలను అపడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలనీలోని ఇళ్ల మధ్యలో ఉన్న నాలాలు అక్రమించి ప్రహరీలు ఇళ్లు నిర్మించుకుంటున్న అధికారులు మాకేం పట్టదన్నట్లు వ్యవహరించారంటున్నారు. నాలాల అక్రమణలైనందునే భారీ వర్షం కురిసినప్పుడు గంపలబస్తీతో పాటు సుభాష్‌నగర్ ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరుతుంది. రోజూ బస్తీలు కాలనీల్లో తిరిగే సర్కిల్ అధికారులకు గానీ సిబ్బందికి గానీ నాలాల అక్రమణ కనిపించలేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

- సుభాష్‌నరగ్ ప్రాంతం పూర్తిగా ఫాక్స్‌సాగర్ చెరువు కింద ఉంటుంది. చెరువు కింద లే అవుట్‌లు చేసి అమ్మకాలు చేసినపుడు చెరువు నిండినపుడు, తూము నుంచి నీరు వదిలినపుడు నీరు సాఫీగా వెళ్లేలా నాలాలు కాలువలు తీశారు. అప్పట్లో ఇళ్లు నిర్మించుకున్నవారు నాలాలు, కాలువలను వదిలేసి ఇళ్లు నిర్మించారు.

గడిచిన పదేళ్లలో ముమ్మరంగా కబ్జాలు..

గడిచిన పదేళ్లలో కొంతమంది స్వార్థంతో నాలాలు, చెరువు నీరు వెళ్లేలా ఉన్న కాలువలను వారి ప్లాట్లలో కలుపుకొని గోడలు నిర్మించుకున్నారు. కొంతమంది ఏకంగా నాలాలు ఉన్న చోట్ల 30 నుంచి 40 గజాల్లో ఇళ్లను నిర్మించుకున్నారు. ఒకరిని చూసి ఒకరు నాలాలు, కాలువలను పూర్తిగా అక్రమించారు. కొంతమంది రాజకీయ నాయకులు అండదండలతో అక్రమించుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

అక్రమణలు గుర్తించి చర్యలు తీసుకోవాలి..

మున్సిపల్ అధికారులు, హైడ్రా అధికారులు నాలా అక్రమణలను గుర్తించి కూల్చివేతలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే భారీ వర్షాలు కురిసిన సమయంలో ఇళ్లల్లోకి వరద నీరు వచ్చి పెద్ద నష్టం వాటిల్లే అవకాశం లేకపోలేదు అని కాలనీ పెద్దలు అంటున్నారు. అధికారులు పట్టించుకుని కబ్జాకు గురైనా నాలాలను, కాలువలను తిరిగి ఏర్పాటు చేయాలని ప్రజలకు కోరారు.

శ్రీ గణనాథం..

నియోజకవర్గ పరిధిలో గణేశ్ మండపాల వద్ద పూజా కార్యక్రమాలు సోమవారం ఘనంగా జరిగాయి. పలుచోట్ల గణేశ్‌లను నిమజ్జనాలకు తరలించగా అన్నదానాలు, లడ్డూ వేలం పాటలు నిర్వహించారు. స్వామికి పలు రకాల నైవేద్యాలను సమర్పించి భక్తి చాటుకున్నారు.
– కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్‌లో పూజల్లో పాల్గొన్న బీజేపీ నేత భరతసింహారెడ్డి



న్యూ శివాలయనగర్, సూరారం శివ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



జీడిమెట్ల డివిజన్ ఉడ్స్‌కాలనీలో అన్నదానం



నిజాంపేట్‌లో లడ్డుతో.. కొలన్ తులసిరెడ్డి



కొంపల్లి మున్సిపల్ సాయికృపా కాలనీలో 108 రకాల ప్రసాదాలు



ఆదర్శనగర్‌లో గణనాథుడి వద్ద పూజలు



కొంపల్లి భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్‌లో లడ్డూను దక్కించుకున్న నాగరాజు కుటుంబ సభ్యులు



పట్వారీ ఎన్‌క్లేవ్ మీనాక్షి రెసిడెన్సీలో లడ్డూను సొంతం చేసుకున్న లక్ష్మీనారాయణ దంపతులు



సంజయ్‌గాంధీనగర్‌లో సంక్షేమ సంఘం నాయకులు



టీఎస్ఐఐసీ కాలనీ గాయత్రి అపార్ట్‌మెంట్స్‌లో లడ్డూను సొంతం చేసుకున్న రాజేష్‌గౌడ్



దూలపల్లిలో సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు



దేవేందర్‌నగర్ పోచమ్మ బస్తీలో లడ్డుతో.. లక్ష్మీ



మల్లంపేట్ శ్రీబాలాజీ ఎన్‌క్లేవ్‌లో శ్రావణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి



టీఎస్ఐఐసీ కాలనీలో లడ్డుతో.. పెద్దచంద్రకళ, రాములు



జగద్గిరిగుట్టలో అన్నదానంలో బీజేపీ నేత శేఖర్‌యాదవ్



భౌరంపేట్ ప్రణీత్ బ్లూమ్స్‌లో లడ్డూ సొంతం చేసుకున్న కళ్యాణ్